UDYAM-TS-02-0308842
www.prathighatana.com

# ప్రతిఘటన

జనం కోసం..

తెలుగు దిన పత్రిక

Vanga Nagaraju

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 17 | పేజీలు : 8 | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | వెల : 4/-



## అవిశ్వాసం తేలేదాకా

# కుర్చీ ఎక్కను..

- స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!
- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం

# నేడే మున్సిపోరు

ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్

52 లక్షల మంది ఓటర్లు.. 12,993 మంది అభ్యర్థులు

ఫిబ్రవరి 13న ఫలితాలు.. 16న మేయర్, ఛైర్మన్ల ఎన్నిక

ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలకు 'పెయిడ్ హాలిడే' ప్రకటన

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కి సర్వం సిద్ధమైంది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర ఎన్నిక సామగ్రిని తీసుకొని ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. జిల్లాలన్నింటిలోనూ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షిం చారు. విస్తృతంగా తనిఖీలు చేయాలని ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల బృందాలకు ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు.




ప్రతిఘటన, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా తుది ఘట్టానికి చేరుకుంది. హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం తేల్చేందుకు ఓటర్లు సిద్ధమయ్యారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఒకే దశలో పోలింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లోని 2,996 వార్డుల్లో రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరగనుంది. ఈ ఎన్నికల రణక్షేత్రంలో మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వీరి భవితవ్యాన్ని తేల్చేందుకు సుమారు 52.43 లక్షల మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్యే (26.80 లక్షలు) ఎక్కువగా ఉండటం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలను - మిగతా3లో



## లిబియా తీరంలో

# వలసదారుల పడవ మునక..

- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

**కొడంగల్ లో ఓటేసి నేరుగా హస్తీనకు..**

**కేంద్ర మంత్రులను కలవనున్న ముఖ్యమంత్రి**

ప్రతిఘటన, హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్ళనున్నారు. బేగంపేట నుంచి కొడంగల్‌కు హెలికాప్టర్‌లో వెళ్ళి అక్కడ ఓటు వేసిన అనంతరం తిరిగి హెలికాప్టర్‌లోనే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్తారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యేంతవరకూ ఆయన ఢిల్లీలోనే ఉండే అవకాశమున్నది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నట్లు సమాచారం. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ సహా విపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చిన నేపథ్యంలో రాహుల్‌గాంధీ సహా పలువురు కాంగ్రెస్ పెద్దలను కలిసే అవకాశమున్నది. ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలను స్పీకర్ ఈ నెల 3న సస్పెండ్ చేయగా అందులో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఒకరు. సీఎం రేవంత్ వెంట ఆయన కూడా ఉండే అవకాశమున్నది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రాజెక్టుల ప్రస్తావన లేకపోవడం, నిధులను కేటాయించకపోవడం తదితర అంశాలపై వివిధ శాఖల మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి చర్చించే అవకాశమున్నది. రెండు రోజుల క్రితమే - మిగతా3లో



## ప్రభుత్వ పాలనలో అవినీతి పెరిగింది

**సీఎంకు ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంచలన లేఖ**

ప్రతిఘటన, హైదరాబాద్ : స్వరాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాలనలో అవినీతి భారీగా పెరిగిపోయిందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ చైర్మన్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి పద్మనాభ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు - మిగతా3లో




# సిటీలో ఒకేరోజు ఇద్దరు టెక్కీల ఆత్మహత్య..



**భార్య ప్రియుడితో వెళ్లిపోయిందని ఒకరు..**

**మానసిక పరిస్థితి బాగాలేక రైలు పట్టాలపై పడుకోని మరొకరు..**

**తనువు చాలించిన ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు**

హైదరాబాద్

సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తితో భార్య వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన చావుకు భార్య, అత్తమామలే కారణమంటూ సెల్‌ఫోన్ స్టేటస్‌లో పెట్టుకొని హుస్సేన్ సాగర్ లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీలోని మార్కాపురం ప్రాంతానికి చెందిన 36 ఏళ్ల సీతారాంకు నంద్యాలకు చెందిన యువతితో వివాహం జరిగింది. ఇద్దరు - మిగతా3లో



# బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ఆత్మహత్య

**హైదరాబాద్ డీజీపీ ఆఫీసు వద్ద హైటెన్షన్**

**అధికార కాంగ్రెస్ కారణమంటూ బీజేపీ శ్రేణుల ఆందోళన**

ప్రతిఘటన, మక్తల్

నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ ఆరో వార్డు నుంచి బీజేపీ పార్టీ నుంచి పోటీ చేస్తున్న ఎరుకలి మహదేవప్ప అనే అభ్యర్థి సూసైడ్ చేసుకున్నాడు. ఎన్నికల బరిలో ఉన్న మహదేవప్ప మంగళవారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రత్యర్థుల నుంచి ఎదురవుతున్న తీవ్రమైన - మిగతా3లో

# 'క్షమించు రామన్న.. కారుకు ఓటు వేయలేం'

ప్రతిఘటన, సిరిసిల్ల

మున్సిపల్ ఎన్నికల నగారా మోగుతున్న వేళ.. సిరిసిల్ల పట్టణ రాజకీయాల్లో ఒక్కసారిగా పెను సంచలనం చోటుచేసుకుంది. గెలుపు గుర్రమెక్కాలని ప్రధాన పార్టీలు వ్యూహప్రతివ్యూహాల్లో మునిగి ఉండగా.. సోషల్ మీడియా వేదికగా ప్రత్యక్షమైన ఒక కరపత్రం బీఆర్ఎస్ శ్రేణుల్లో గుబులు రేపుతోంది. క్షమించు రామన్నడ ఈసారి మా ఓటు కారుకు కాదు అనే శీర్షికతో గుర్తుతెలియని వ్యక్తులు విడుదల చేసిన ఈ డిజిటల్ కరపత్రం ఇప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఆత్మగౌరవాన్ని కోరుకునే ఓటరు పేరుతో ఉన్న ఈ లేఖలో గత పదేళ్ల పాలనపై సంధించిన విమర్శలు రాజకీయ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి.

**అవినీతి ఆరోపణలు కమిషన్ల రాజ్యం..**

ఈ కరపత్రంలో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత లోపించిందని, ప్రతి పనిలోనూ భారీగా కమిషన్లు, పర్సెంటేజీల దందా నడిచిందని ఆరోపించారు. ముఖ్యంగా సిరిసిల్ల బ్రాండ్‌గా - మిగతా3లో



## మాదాపూర్ ఎస్సైని రెడ్ హ్యాండెడ్‌గా

# పట్టుకున్న ఏసీబీ

**మాదాపూర్ ఎస్సై వినయ్ ని అదుపులోకి తీసుకున్న ఏసీబీ**

**రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు**

**నగదును సీజ్ చేసిన అధికారులు**

ప్రతిఘటన, హైదరాబాద్ : హైదరాబాద్ లో మరో అవినీతి పోలీసు అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మాదాపూర్ ఎస్సై వినయ్ ఈరోజు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్ అయ్యారు. వివరాల్లోకి వెళితే, ఓ కేసు విషయంలో సహకారం అందిస్తానంటూ ఫిర్యాదుదారుడి నుంచి వినయ్ రూ. 50 వేలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఫిర్యాదుదారుడి నుంచి లంచం డబ్బులు తీసుకుంటున్న తరుణంలో ఏసీబీ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. ఎస్సైని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నగదును సీజ్ చేశారు. ఎస్సై వినయ్ ని అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



